www.prajasakti.com

శుక్రవారం 5 జనవరి 2024

పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలను కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలను కల్పించాలని మండల అబివద్ది అధికారి నాతి బుజ్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జరిగిన సమావేశంలో ఎంపిడిఒ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాలుగా ఉన్న అన్ని పాఠశాలల్లో రన్నింగ్ వాటర్‌తో టాయిలెట్లు, ఎలక్ట్రిఫికేషన్, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్స్, ర్యాంపు, తాగునీరు మొదలగు సదుపాయాలను కల్పించాలని అన్నారు. మరియు పాఠశాలలకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పి.సాహెబ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన సాగు

- 10 లోగా పూర్తి చేయాలన్న అధికారులు
- 50 శాతం పూర్తి

ప్రజాశక్తి-రామచంద్రపురం

గత డిసెంబర్ నెలలోగా దాళ్వా వరి నాట్లు పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేసినా వెదజల్లడం నత్తనడకగా కొనసాగుతోంది. రామచంద్రపురం, కె.గంగవరం మండలంలో సుమారు 50 శాతం మాత్రమే రైతులు విత్తనాలు వెదజల్లుకున్నారు. తుపానులు, వర్షాల వల్ల తొలకరి కొంత ఆలస్యం కాగా దాళ్వా వేసేందుకు రైతులు ఎక్కువ సమయం తీసుకున్నారు. కనీసం జనవరి 10 కల్లా నాట్లు పూర్తి చేయాలని పూర్తిగా వెదజల్లుకోవాలని కె.గంగవరం మండలం వ్యవసాయ అధికారి బలుసు రవి రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట నమోదు ఇకెవైసి రైతులు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే కె.గంగవరం మండలంలో ఆధార్ బ్యాంకు లింకు చేయించుకోని రైతులు 42 మంది ఉన్నారని, ఆధార్ ఇకెవైసి లింక్ చేయించుకోని రైతులు 79 మంది ఉన్నారని ఆయన వివరించారు. దీంతో పాటుగా కొందరు రైతులు ఇంటి అడ్రస్‌ను గుర్తించడం కష్టమవుతోందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రామచంద్రపురం మండలంలోని 110 మంది రైతులు ఇకెవైసి ఆధార్ లింకులు చేయించుకోని వారు ఉన్నారని, వీరంతా వెంటనే లింక్ చేయించుకోవాలని ఆయన సూచించారు. దాళ్వాకు నీటి ఎద్దడి రాకుండా తొందరగా నాట్లు పూర్తి చేయాలని వ్యవసాయాధికారి రవి రైతులకు విజ్ఞప్తి చేశారు. కె.గంగవరం మండలంలోని శివారు ప్రాంతాలు రైతులు ఇంకా దోమలు కూడా చేయలేదని, జనవరి 10 కల్లా వెదజల్లుకోవడం పూర్తి చేయాలని లేకుంటే చెప్పారు. పంట చివరలో నీటి ఎద్దడి ఏర్పడే

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

దాల్వా వెద జల్లిన వరి చేను

పరిస్థితి ఉంటుందని ఆయన వివరించారు.

గత డిసెంబర్ నాలుగున సంభవించిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో తొలకరి పంట బయటకు తెచ్చుకోవడం దాన్ని ఆరబెట్టి అమ్ముకోవడానికి ఆలస్యం కావడంతో దాళ్వా పంట అనుకున్న రీతిలో ఇంకా నాట్లు పడలేదు. డిసెంబర్ నెలాఖరుకు నాట్లు పూర్తి చేయాలని వెదజల్లు కోవాలని వ్యవసాయ అధికారులు చెప్పినా జనవరి మొదటి వారానికి కేవలం 50 శాతం మాత్రమే వెదజల్లడం పూర్తయింది. కె.గంగవరం మండలంలో 16 వేల ఎకరాలల్లో, రామచంద్రపురం మండలంలో 18 వేల ఎకరాల్లో వరి సాగు అవుతుంది. ఇప్పటివరకు రామచంద్రపురం మండలంలో 50 శాతం నాట్లు పూర్తికాగా కె.గంగవరం మండలంలో 40 శాతం మాత్రమే పూర్తయ్యాయి. నాట్లు వేగంగా పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారులు బలుసు రవి, ఎన్.సత్యప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాలువలకు నీరు సమద్ధిగా లభిస్తోందని రైతులు వేగంగా నాట్లు పూర్తి చేయాలని వారు కోరారు.

తుపాను వల్ల మరింత ఆలస్యం

గత ఏడాది తొలకరి పంట చివరలో సంభవించిన తుపాను వల్ల రబీ వరి నాట్లు ఆలస్యం అయ్యాయి. తుపాను ప్రభావం వల్ల తడిసిపోయిన ధాన్యం ఎగుమతులు సమస్యగా మారాయి. దీంతో దాళ్వా పంట నాట్లు ఆలస్యం అవుతు న్నా యి. శివారు ప్రాంతాలకు సాగునీరు ఇప్పుడిప్పుడే అందుతోంది. మరో 15 రోజుల్లో నాట్లు వెదజల్లడం పూర్తవుతుంది.

- ఇళ్ల సూర్యనారాయణ, రైతు, శివల గ్రామం

విద్యావ్యాప్తికి రమణారావు కృషి ఆదర్శనీయం

ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఎంఎల్‌సి ఐవి, పాల్గొన్న గుడ్‌సీడ్ ఫౌండర్ రమణారావు తదితరులు

విద్యావ్యాప్తికి కుంచే రమణారావు చేస్తున్న కృషి ఆదర్శనీయమని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. అమలాపురం నియోజకవర్గంలోని అమలాపురం, అమలాపురం రూరల్, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాల్లోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న 3 వేలకు పైగా విద్యార్థులకు యుటిఎఫ్ ముద్రించిన స్టడి మెటీరియల్ పుస్తకాలను అమలాపురం నియోజకవర్గం వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయంతో విద్యార్థులకు సమకూర్చారు.ఈ సందర్భంగా గురువారం అమలాపురం మున్సిపల్ జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వి.విజయ కుమారి అధ్యక్షతన శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌సి ఐవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, రమణారావులు స్టడీ మెటీరియల్ పుస్తకాలను విద్యార్థులకు అందజేసి పట్టుదలతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ రమణారావు ముందుకు వచ్చి ఆర్థికంగా సాయం అందజేసి ఆదుకోవడం అభినందనీయ విషయం అన్నారు. అలాగే పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం విద్యావ్యాప్తి కోసం రమణారావు తనకున్న దానిలో ఖర్చు చేసి అందిస్తున్న సహాయ సహకారాలు పలువురికి ఆదర్శనీయమన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రమణారావు లాంటి వ్యక్తి రానున్న రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి పేదలకు మరిన్ని సేవలందించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. కోవిడ్ సమయంలో లాక్ డౌన్ కారణంగా ఎంతో మంది పేదలను ఆదుకున్న ఘనత రమణారావు కు దక్కుతుందని అన్నారు. రమణారావు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివద్ధి సాధ్యమన్న అంబేద్కర్ ఆలోచన విధానంను తాను గట్టిగా నమ్మిన వ్యక్తినని అందుకే విద్యా వ్యాప్తికి విద్యార్థుల ఉన్నతకి తన వంతు కషి చేస్తున్నానని తెలిపారు. పుస్తకాలను సమకూర్చిన రమణారావును యుటిఎఫ్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బారావు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి వెంకటేశ్వరరావు, విద్యాశాఖ అధికారులు జి.సూర్య ప్రకాశం, కె.కిరణ్ బాబు, జిహెచ్‌ఎండి.నాగ సత్యనారాయణ, కోనసీమ జిల్లా కౌన్సిలర్ చంద్రకళ, యుటిఎఫ్ నాయకులు జి.సుబ్రహ్మణ్యం, ఎ.హెచ్,చంద్రసూర్యం, కెవెన్‌వి. గౌడ్, కె.సత్యనారాయణ తదితరులు సత్కరించారు.

నూతన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-ఆలమూరు

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఒ కె.జాన్ లింకన్ ఏర్పాటు చేసిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 44,353 మంది పెన్షన్లు అందుకుంటూ ఉండగా, ఈ జనవరి నెలలో తాజాగా మరో 587 మందికి నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయి. ఇప్పటివరకు కొత్తపేట నియోజకవర్గంలో ప్రతీ నెలా సామాజిక పెన్షన్ల రూపంలో రూ.12 కోట్ల 96 లక్షలు గ్రామ వాలంటీర్లు లబ్ధిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నారన్నారు. ఇప్పుడు అదనంగా రూ.1 కోటి 5 లక్షల 7 వేలు అందించనున్నారన్నారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ నాగేశ్వరరావు, వైసిపి నేతలు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మండల పరిషత్ కార్యాలయములో వైఎస్‌ఆర్.పెన్షన్ కానుక పెంపు మరియు ఆరోగ్యశ్రీ కార్డులు లబ్దిదారులు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు నూతనముగా మంజూరైన పించన్లు, మరియు ఆరోగ్యశ్రీ కార్డులు లబ్దిదారులకు ఆయన పంపిణీ చేసారు.ఈ కార్యక్రమములో ఎంపిపి కుండ అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ముదునూరి రామ రాజు, జెడ్‌పిటిసి.సభ్యులు, బోణం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

ఎంఎల్ సి తోట త్రిమూర్తులు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎంఎల్ సి తోట త్రిమూర్తులు అన్నారు .గురువారం కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కుక్కల వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్‌సితో పాటు జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, ఆర్‌బికె మండల కమిటీ చైర్మన్ పుట్ట కృష్ణ బాబు తదితరులు, పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో సిఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు 99శాతం అమలు చేసి, ప్రజల్లో మన్ననలు పొందారని కొనియాడారు. రూ.2 వేలు ఉన్న సామాజిక పెన్షన్లు ను నాలుగు విడతలుగా రూ 3 వేలు పెంచి ఇచ్చిన హామీలు అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల వీరన్న, ఉప సర్పంచ్ శనక్కాయల దొరబాబు, రుద్రాక్షల శ్రీనివాస్, వేమగిరి శ్రీను, సిద్దాని రవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన రెడ్డి సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో 'జయహో బిసి' క్యాంపెయిన్ లాంచ్ కార్యక్రమం సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును కలిశానని రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తుండడంతో మారుతున్న రాజకీయ పరిస్థితులను చంద్రబాబు వివరించానని తెలిపారు. ద్రాక్షారామం నుంచి కొందరు ప్రముఖులు పార్టీలో చేరుతున్నారని, త్వరలో వారందరినీ పార్టీలో చేర్చుకుని పార్టీని మరింత బలోపేతం చేస్తామని సుబ్రహ్మణ్యం చంద్రబాబుకు వివరించినట్లు తెలిపారు.

బిసిల రక్షణ టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి -మామిడికుదురు

బిసిల రక్షణ టిడిపితోనే సాధ్యమని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. కొమరాడ లో కడలి అచ్యుతం ఇంటి వద్ద గురువారం జరిగిన బిసి నాయకులు సమావేశంలో గొల్లపల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో బిసి నాయకులకు జరిగిన అన్యాయంపై బిసిల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి అనే పుస్తకాన్ని గొల్లపల్లి బిసి నాయకులతో కలసి గొల్లపల్లి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కడలి కృష్ణమోహన్, కడలి నూకరాజు, వాసంశెట్టి శంకరరావు, మామిడిశెట్టి రాంబాబు, కడలి అచ్యుతం తదితరులు పాల్గొన్నారు.

24వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

రామచంద్రపురంలో అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 24వ రోజుకు చేరుకుంది.

మండపేట అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడిలు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 24 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ గత 23 రోజులుగా వివిధ రూపాలలో సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దారుణమన్నారు. సమస్యలు పరిష్కరించకుండానే సెంటర్లు తెరవాలని ప్రభుత్వం కలెక్టర్ ల ద్వారా ఆదేశాలు జారీ చేస్తుందని సెంటర్లు తెరవకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ప్రభుత్వం చెబుతుందని ఇటువంటి తాటాకు చప్పుళ్లకు అంగన్‌వాడీలు భయపడేదిలేదన్నారు. అంగన్‌వాడీలకు అన్ని ఇచ్చామని ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆమె ఖండించారు. సమస్యలు పరిష్కరించుకుంటే అంగన్వాడీ కేంద్రాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మెను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు, గ్రాడ్యుయేట్, పిఎఫ్ అందించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడిలు నాయకులు ఆదిలక్ష్మి, బేబీ, వజ్రం, సూర్యకుమారి, కుమారి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్షలుచేశారు. దీక్షలో కూర్చున్న వారికి పలువురు పూలమాలలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.దుర్గా మాట్లాడుతూ 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడందారుణమన్నారు. ఎప్పటికీ జీతాలు సక్రమంగా ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు సమ్మె చేస్తున్న స్పందించకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు పెంచాలని పెరుగుతున్న ధరలను దష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు జహీరా, వరలక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు. కె.గంగవరం మండలంరామచంద్రపురం మండలాల నుండి సుమారు 400 మంది సమ్మెలో పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని ముమ్మిడివరం ప్రాజెక్ట్ అంగన్‌వాడీల సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుర్గా మల్లేశ్వరీ జయలక్ష్మీ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరింది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో జరిగిన సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య మద్దతు తెలిపారు. రిలే దీక్షలో సుబ్బలక్ష్మి ,హైమావతి, టి.శ్రీదేవి, తలుపులమ్మ, జి.మంగాయమ్మ, విజయ రత్న కుమారి లతో పాటు సుమారు 500 మంది అంగన్ వాడి కార్యకర్తలు మరియు సహాయకులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్ వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా జిఒ ప్రతులు దహనం చేసి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. **అమలాపురం** ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవదిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మె శిబిరంలో విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకృప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మండపేటలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

అమలాపురంలో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ముమ్మిడివరంలో అంగన్‌వాడీల నిరసన

మామిడికుదురులో జిఒ ప్రతులు దహనం చేసిన అంగన్‌వాడీలు

టిడిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-అంబాజీపేట

శ్యామ్ కుమార్

టిడిపి బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా టిడిపి బీసీ సెల్ విభాగం కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమితులైన మాచవరం గ్రామానికి చెందిన దొమ్మేటి శ్యామ్ కుమార్ అన్నారు. జిల్లా టిడిపి బీసీ సెల్ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శిగా శ్యామ్ కుమార్ ను నియమిస్తూ టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డి అనంత కుమారి గురువారం నియామక ఉత్తర్వులు పంపించారు. శ్యామ్ మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షురాలు మరియు, పి.గన్నవరం నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

7న 'మానవత' వార్షికోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

మానవతా స్వచ్ఛంద సేవా సమితి ప్రతి యేటా చేస్తున్నట్లుగానే ఈసంవత్సరం కూడా తమ సంస్థ 49 వ వార్షికోత్సవ వేడుకలను జనవరి 7న అమలాపురంలో ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు , హైకోర్టు న్యాయవాది ముషిణి రామకష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 49 మంది సంఘ సేవకులను గుర్తించి వారికి మానవతా సేవారత్న అవార్డు పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా వేదికపై పలు కళా ప్రదర్శనలు తెలుగు కవితలు , పాటలు చిత్రలేఖనం పోటీలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలి పారు. తెలుగు కవితల పోటీలలో పాల్గొనే వారు ప్రపంచశాంతి అంశముపై 20 పంక్తులకు మించని స్వీయ వచన, గేయ, పద్య కవితలను జనవరి 5 వ తేదీ లోపున అమలాపురంలో గల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయానికి పోస్ట్ ద్వారా వ్యక్తి గతంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

'భీమన్న'కు పూర్ణ కుంభ పురస్కారం

ప్రజాశక్తి-మామిడికుదురు

ఆంధ్ర సార స్వత పరిషత్ చైతన్య విద్యా సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు సాహిత్యానికి కషి చేసిన పద్మ భూషణ్ బోయి భీమన్నకు ప్రతిష్టాత్మక పూర్ణ కుంభ పురస్కారం ప్రకటించారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో భీమన్న సతీమణి హైమావతికి అందజేయనున్నారు. మామిడికుదురు భీమన్న స్మారక గ్రంథాలయ నిర్వాహకులు గంటి చంద్రశేఖర్, మానవ వనరుల అభివద్ధి కేంద్రం ఉద్యోగులు భీమన్న కు అక్షర నివాళులు అర్పించారు. భీమన్న కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్టూ'నిజం'

ఇంఛార్జ్‌ల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేయాలి

మండల అధికారులతో ఎంపీ బోస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి ఆదేశాల ప్రకారం కొత్తగా పెంచిన పింఛన్లను ఆ పార్టీ ఇన్‌ఛార్జిలల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని రాజ్యసభ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆయన రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇన్‌ఛార్జిలో ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఆదేశించిందని ఈ మేరకు జిల్లా అధికారులకు వర్తమానం అందిందని ఆయన వివరించారు. దేశంలోనే ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో బడ్జెట్ కు మించి సంక్షేమ పథకాలకు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని ఆయన వివరించారు. కొత్తగా నియమితులైన ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్‌ను ఆయన అధికారులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ పింఛన్లు, ఆడుదాం ఆంధ్ర, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా పనిచేసే వాటిని పూర్తి చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, జెడ్‌పిటిసి సభ్యులు మేర్నిడి వెంకటేశ్వరరావు, వనుం సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, రామచంద్రంపురం డిఎల్ డిఒ ఎ.శాంతి, ఎంపిడిఒ కీర్తి స్పందన, కె.గంగవరం ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసు, కాజులూరు ఎంపిడిఒ రత్నరాజు, వైసిపి నాయకులు గాదంశెట్టి శ్రీధర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్, పాల్గొన్న పిల్లి సూర్యప్రకాష్

పలుచోట్ల ఘనంగా బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రపంచ అంధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని లూయిస్ బ్రెయిలీ జయంతిని గురువారం స్థానిక కలెక్టరే ట్ నందు నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఒక ఫ్రెంచ్ విద్యావేత్త. బ్రెయిలీ లిపి సష్టికర్త అన్నారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పి. నారాయణమూర్తి, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు మాట్లాడారు. అనంతరం బ్రెయిలీ లిపి క్యాలెండర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వికలాంగులు సంక్షేమ శాఖ సిబ్బంది శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ జయంతి నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ లు విద్యార్థులతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మండపేట సంఘమేశ్వరంఎంపిపి పాఠశాల్లో బ్రెయిలీ జయంతి

నేరాలు ఘోరాలు

మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం రేవు సెంటర్లో ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు గురువారం అదుపులోనికి తీసుకున్నారు. అతని వద్ద రూ.5,590 విలువ చేసే 39 మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురంలో గురువారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గోపాలపురం మండలం దొండపూడికి చెందిన మురముళ్ల చినబాబూరావు, కె.రామచంద్రరావులు గోపాలపురం ఎఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పెంపు కార్యాక్రమానికి బయలు దేరారు. వారు రోడ్డు దాటుతున్న సమయంలో దేవరపల్లి నుంచి కొయ్యలగూడెం వెళ్తున్న టాటాఏస్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇరువురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని గోపాలపురం సిహెచ్‌సికి తరలించారు. క్షతగాత్రులను ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పరామర్శించారు. మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించాలని వైద్యులకు సూచించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.

20 ఎకరాల చెరుకు తోట దగ్ధం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం మండలం తొక్కిరెడ్డిగూడెంలో సుమారు 20 ఎకరాలు చెరుకుతోట దగ్ధమైంది. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక అధికారి బి.జహంగీర్ తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామానికి చెందిన బోళ్ల భాస్కరరావుకు చెందిన 20 ఎకరాల చెరుకుతోటలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తెగిపడటంతో నిప్పులు చెలరేగి మంటలు వ్యాపించాయి. గాలులు కూడా తీవ్రంగా ఉండటంతో 20 ఎకరాల్లో తోట పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.8 లక్షలు నష్టం వాటిల్లింది.

యానాం వార్తలు

ఆస్పత్రి సిబ్బందికి సంఘీభావం తెలుపుతున్న మల్లాడి సత్తిబాబు

కొనసాగిన ఆసుపత్రి సిబ్బంది ఆందోళన

ప్రజాశక్తి - యానాం

జీతాల బకాయిలను చెల్లించాలని స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ కార్మికులు చేపట్టిన ఆందోళన గురువారానికి రెండో రోజుకు చేరింది. ఆసుపత్రి ఎదుట చేపట్టిన ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్లాడి సత్తిబాబు పాల్గొని సిబ్బందికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో 13 ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా 42 మంది పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి 46 నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించకుండా ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉచిత స్టడీ మెటీరియల్స్ అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు

నవోదయ ఎంట్రన్స్‌కు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - యానాం

జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకోవాలని ఎంట్రన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ టివిఎస్.ప్రకాశరావు తెలిపారు. ఈ మేరకు గురువారం వివిధ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నవోదయ విద్యాలయ సిబ్బంది ఉచితంగా స్టడీ మెటీరియల్స్, మోడల్ పేపర్స్ అందజేశారు. ఈనెల 20వ తేదీన నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష, ఒఎంఆర్ సీట్ పూర్తి చేసే విధానంపై అవగాహన కల్పించారు. పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

నివాళులర్పిస్తున్న మానసిక వికలాంగ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది

ఘనంగా బ్రెయిలీ జయంతి

ప్రజాశక్తి - యానాం

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ జయంతి గురువారం స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ కె.శ్రీనివాస్, సిబ్బంది విద్యార్థులతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నతనంలోనే బ్రెయిలీ చూపును కోల్పోయిన అంధుల విద్యను నేర్చుకునేందుకు లిపిని సృష్టించారని తెలిపారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ముమ్మిడివరంలో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె చేపట్టారు. గురువారం 10వ రోజు కొనసాగింది. **అమలాపురం** మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులంతా ఎఐటియుసి, మరియు సిఐటియు నాయకత్వంలో సమ్మెను కొనసాగించారు టి.గోపి మరియు నిమ్మకాయల శ్రీనివాసు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. కొప్పుల సత్తిబాబు శిబిరానికి విచ్చేసి కార్మికుల సమస్యలపైజెఎసి కమిటీ ద్వారా ఆఖరి వరకు పోరాటం చేయాలని నిర్ణయించారు ఆ నిర్ణయం మేరకు అమలాపురంలో మున్సిపల్ కార్మికుల తరపున జెఎసి కమిటీ ఏర్పడింది. సాయంత్రం వరకు కార్మికులంతా శిబిరంలో దీక్ష నిర్వహించారు. కొప్పుల బాబి కె.వెంకటరావు, బండారు బాలకష్ణ, దంగేటి శ్రీనివాసరావు, రాజేష్, సిఐటియు తరపున పి. కోటేశ్వరరావు, ఎన్.మూర్తి, ఎ.దుర్గాప్రసాద్, సత్తిబాబు, ఎ.బాబి, గూడపు వరలక్ష్మి, అనంతలక్ష్మి, తలుపులమ్మ, బుజ్జి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ముమ్మిడివరం మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జెఎసి డిమాండ్ చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ అద్వర్యం లో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు సిఐటియు, ఎఐ టియుసి, కాంగ్రెస్ మరియు ఆర్ పిఐ పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులక జి.దుర్గా ప్రసాద్, వనచర్ల విజయ కుమార్, దోనిపాటి ఆంజనేయులు, వడ్డీ నాగేశ్వర రావు, పలివేల రాంబాబు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్, ఎం.శ్రీనివాసరావు,కాశి జార్జి, జి.రమేష్ పలువురు కార్మికులు పాల్గొన్నారు. నగర పంచాయతీలో 20వవార్డులో 27 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. ఇందులో పిహెచ్ వర్కర్స్ 25 మంది ఉన్నారు. కాగా వీరిలో 3వరకు పారిశుధ్య ఇతర పనులకు కేటాయించితే కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. పారిశుధ్య కార్మికులు 20 వార్డుల్లో పారిశుధ్య పనులు డోర్ డోర్ కలెక్షన్లు, డ్రైనేజి క్లీనింగ్ కాగా ఇక వాణిజ్య కార్యకలాపాలు, ప్రభుత్వకార్యాలయ సముదాయాలు, ఆసుపత్రులు, ఫలహార భోజన హోటళ్లు, బార్లు, రెస్టారెంట్లు పచ్చి మార్కెట్ తదితర ప్రదేశాల్లో ప్రత్యేకదష్టి తో పారిశుధ్య నిర్వహణ చేయాల్సి ఉంది. ఇదంతా కార్మికులకు శాంటేషన్ సూపర్ వైజర్స్ కు నిత్యం కత్తిమీద సాము లాగ తయారయింది. అయినప్పటికీ చాలా పనివత్తిడితో సతమతం అవుతు న్నారు. గత మూడు మాసాలు క్రితం 9మంది బదిలీ కార్మికులను విధులు నుంచి తొలగించారు వారిని తొలగింపు వలన మిగిలిన కార్మికులకు మరింత పనిభారం పెరిగింది ముమ్మిడివరం లో స్థానికులు జిల్లా పారిశుధ్య పనులు పైన స్పందనలో పిటీషన్స్పెడు తున్నారు. ఆ పరిస్థితిని అధగ మించి డానికి ప్రణాలికా బద్దంగా మునిసిపల్ శాంటేషన్ విభాగాధిపతులు మంచి కార్యాచరణ తో వచ్చేటట్లు అయితే ఇటు కార్మికులకు అటుప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు తగు సహనం, ఓర్పు, సమయస్ఫూర్తి తో ఉండాలి. మునిసిపల్ జెఎసి అంతకు మించి క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని మునిసిపల్ లో ఎఐటియూసి, సిఐటియు, ఇంజినీరింగ్ ఉద్యోగుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు. **మండపేట** వారి సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు బిక్షాటన చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారానికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వంతో కార్మిక సంఘ నాయకులు డిమాండ్ల పరిష్కారానికి పలుమార్లు చర్చలు జరిపినా అవి విఫలమయ్యాయన్నారు. నిత్యం పట్టణ ప్రజల ఆరోగ్య కోసం వారి ప్రాణాలను ఫణంగా పెట్టి పట్టణ పరిశుభ్రత కోసం పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయడం సరికాదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు ప్రభుత్వం పెంచాలన్నారు. కనీస వేతనం రూ.26ఎలు ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈ ఎస్ ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కొమరపు నరేంద్ర కుమార్, బంగారు కొండ, లోవరాజు, విజయ్, సవరపు సరోజినీ, బంగారు అన్నవరం, మల్లవరపు సువార్త, మడికి హేమలత, సిహెచ్ వెంకటలక్ష్మి, భాను, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో మున్సిపల్ కార్మికుల బిక్షాటన

అమలాపురంలో మున్సిపల్ కార్మికుల సమ్మె కు మద్దతు తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

ఎస్ఎస్ఎల డిమాండ్లు నెరవేర్చాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి క్రమ బద్ధికరించి,డిమాండ్ల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎస్ఎస్ఎ జిల్లా జెఎసి డిమాండ్ చేసింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా 16వ రోజైన గురువారం ఎస్-ఎస్ఎ లు కుటుంబ సభ్యులతో కలిసి సమ్మె లో పాల్గొని నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్ శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ తక్షణమే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలకు పెంచాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకపోవడం దారుణమన్నారు. మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబాలు పస్తులుంటుంటే పెండింగ్ జీతాలు విడుదల చేయకపోవడం అన్యాయం అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం దిగి వచ్చి ఎస్ఎస్ఎ సమ్మె పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వీరికి వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అప్పా రెడ్డి ఉండ్రు ముసలయ్య గణేష్ లతో పాటు యుటిఎఫ్, ఎస్టియు నాయ కులు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో సమ్మెచేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

శ్రీలతను సత్కరిస్తున్న సర్పంచ్‌చిన్నవరాజు, ఎంపిడిఒ గౌరీ కుమారి

ఎస్ఐకు ఉద్యోగానికి ఎంపికైన శ్రీలతకు అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్. కొత్తపల్లి సర్పంచ్ కుంచే చిట్టికుమారి, చిన్నిల కుమార్తె శ్రీలత ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైంది. శ్రీలత ఉప్పలగుప్తం సచివాలయం,-2లో మహిళా పోలీస్ గా పనిచేస్తోంది. ఈ సందర్భంగా గురువారం ఉప్పలగుప్తం పంచాయతీ కార్యాలయంలో శ్రీలతను స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిడిఒ కెఎస్. గౌరీకుమారి, పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రామకృష్ణ,సిబ్బంది దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి అభినందించారు.

పంతం నెగ్గించుకున్న బోస్

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి అంతర్గత పోరులో సీనియర్ రాజకీయ నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పై చేయి సాధించారు. ఆరు నెలల క్రితం స్థానిక మంత్రి వేణు పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన బోసు చివరికి తన వంతు నెగ్గించుకున్నారు. స్థానిక మంత్రిని బహిరంగంగా విమర్శించడంతోపాటు, అతను అనుసరించిన విధానాలను ఆయన తీవ్రస్థాయిలో ఎండగట్టారు. అదే సమయంలో పార్టీ కలగజేసుకున్న ప్పటికీ ఆయన తన అభిప్రాయాన్ని నిర్ణయాన్ని కుండ బద్దలు కొట్టినట్టు పార్టీ అధిష్టానానికి స్పష్టం చేశారు. ఒక దశలో తన కుమారునిని పార్టీ సీటు దక్కకపోతే ఇండిపెండెంట్ గా నైనా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన సంకేతాలు అందజేశారు. అధినాయకత్వం వారించిన వినకుండా మంత్రి ఈ నియోజకవర్గంలో ఉం డడానికి వీల్లేదు అంటూ గళ మెత్తారు. ఆరు నెలలుగా పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలకు ప్రస్తుతం రాష్ట్ర వైసిపి నాయకులు తెరదించారు. బోసు కోరిన విధంగా ఆయన తనయుడు పిల్లి సూర్యప్రకాష్ రామచంద్రపురం నియోజకవర్గ బాధ్యతలు పార్టీ అప్పగించడంతో బోస్ వ్యూహం ఫలించింది. ఇప్పటికే మంత్రిపై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకున్న బోసు ఆరు నెలలుగా నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ తన కుమారులతో పర్యటించి గ్రామాల్లో అభిమానులను పార్టీ నాయకులను తమ వైపుకు తిప్పుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర అధిష్టానం కేటాయించిన ఇన్చార్జిల్లో పిల్లి సూర్య ప్రకాష్ కు సీటు దక్కడంతో ఆయన అభిమానులు బోస్ ఇంటి వద్ద సందడి చేశారు. తాజాగా ప్రకటించిన ఇన్చార్జిల్లో మొదట్లో ఊహించినట్లే స్థానిక మంత్రి వేణును రాజమహేంద్రవరం రూరల్ ఇన్‌ఛార్జిగా నియమించడంతో ఇక్కడ వైసిపి లోని అంతర్గత పోరుకు తెరపడింది. సుమారు 50 ఏళ్ల పాటు రాజకీయ అనుభవం కలిగిన బోస్ వ్యూహం ముందు మంత్రి వేణు ఎత్తుగడలు ఫలించకపోవడంతో చివరికి ఆయన రాజమహేంద్రవరం రూరల్ కు ఇన్చార్జిగా వెళ్లిపోయారు. ప్రస్తుతం విలువరించిన వైసిపి జాబితా పై నియోజకవర్గం అంతా వాడి వేడిగా చర్చ జరుగుతుంది.

వ్యూహాత్మకంగా కుమారుడు పిల్లి సూర్యప్రకాష్‌కు సీటు

పిల్లి సూర్యప్రకాష్, వైసిపి ఇన్‌ఛార్జి, రామచంద్రపురం నియోజకవర్గ

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, పశువైద్యులు, అధికారులు

'కుందూరు'లో గాలికుంటు వ్యాధి టీకాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను ఉచితంగా వేశారు. కె.గంగవరం ఎంపిపి పంపన నాగమణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ ఎడి ఒ.రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 14,450 డోసులను పంపిణీ చేశామన్నారు. ప్రతి గ్రామంలోనూ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తామని రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంపన సత్యానందం, పశు వైద్యులు డాక్టర్ ఎం.కృష్ణార్జున, డాక్టర్ జీవన్ జ్యోతి, డాక్టర్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు. రామచంద్రపురం మండలంలోని కొత్తూరు గ్రామంలోని గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎలు రాపాక వరప్రసాదరావు, కొండేటి చిట్టిబాబు

ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయం

ప్రజాశక్తి-రాజోలు

ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, పేదలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. గురువారం రాజోలు మండలం తాటిపాకలో సోమిశెట్టి ల్యాండ్ మార్క్ వద్ద శ్రీ సత్యసాయి సేవా సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 546 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు

వైసిపిలోకి సర్పంచ్ పెదపాటి

ప్రజాశక్తి-మండపేట

పార్టీలో చేరిన సర్పంచ్ సత్యనారాయణమూర్తి

మండలంలోని కేశవరం గ్రామ సర్పంచ్ పెదపాటి సత్యనారాయణ మూర్తి టిడిపికి రాజీనామా చేశారు. ఆయన ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైసిపి రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, పెదపాటి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సిఎం జగన్‌సమక్షంలో వైసిపిలో చేరారు. ఆయనతో పాటు అదే గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి సత్యం, సొసైటీ అధ్యక్షుడు అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు తెలుగు యువత నాయకుడు కూసు లింగదొరజీలు టిడిపికి రాజీనామా చేసి వైసిపిలో చేరారు. వీరికి సిఎం జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు

సమర్థవంతంగా రీ సర్వే 3వ దశ పనులు

ప్రజాశక్తి-అమలాపురం

రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ, వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీసర్వే మూడవ దశ సర్వే పనులు పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా అధికారులను ఆదేశిం చారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ రెడ్డి అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యం, ఆరోగ్యం కుటుంబ సంక్షేమం, మిచౌంగ్ తుఫాన్ రిలీఫ్ తదితర కార్యక్రమాల పురోగతి పై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారు లనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ల ద్వారా తాగునీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన జలజీవన్ మిషన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు, సిపిఒ వెంకటేశ్వర్లు, డిపిఒ వి.కష్ణకుమారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికార అధికారి జివి.సత్యవాణి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, డిఆర్‌డిఎ పథకసంచాలకులు వి.శివశంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో తీరప్రాంత అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

దేశంలో ఉన్న సాగర తీరప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్సత్తం రూపాల అన్నారు. గురువారం కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం అమీనాబాద్‌లోని రామన్నపాలెం వద్ద సాగర్ పరిక్రమ్‌లో భాగంగా నిర్మిస్తున్న హార్బర్ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక మత్స్యకారులతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. యు.కొత్తపల్లి మండలంలోని తీరప్రాంతలో సముద్రపు కోత ఎక్కువగా ఉందని కాకినాడ ఎంపీ వంగా గీత తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనికి సంబంధించిన ఫైల్ ఇప్పటికే ప్రధాని మోడీ వద్ద పరిశీలనలో ఉందన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీతా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నాయన్నారు.

పొలాల్లో సర్వేపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి - చాగల్లు

రాష్ట్ర ప్రభుత్వం పొలాల్లో సర్వే చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరిని అడిగి సర్వే చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ఆక్రమణలకు గురైన పుంత రోడుఉ్ల, పంటబోదెలను సర్వే చేయకుండా తమ పొలాల్లో సర్వే చేసి జగన్ బొమ్మలతో సర్వేరాళ్లు పాతడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. తమ పాస్‌బుక్‌ల్లో సైతం ప్రభుత్వ లోగో కాకుండా జగన్మోహన్ రెడ్డి ఫోటో ఎందుకు వేస్తున్నారంటున్నారు. ఇలాంటి పనుల వలన రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మురుగు బోదెలు, పుంత రోడ్లను బాగుచేస్తే ఉపయోగకరమన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

చాగల్లు :

పదిహేను రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎంఇఒలు వి.ఖాద ర్‌బాబు, సిహెచ్.సుభాకర్ ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. వీటితోపాటు ఒక్కో కేజీ వంటనూనె, కందిపప్పు, పంచదార వంటి సరుకులను తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మెరుపో సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి బొల్లిపో మధుశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, నాయకులు గణేష్, వెంకట్, రాజేష్, రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం

బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-01-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1020.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-80088 12798

5TH ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT, RAJAMAHENDRAVARARM
O.S.No.828/2021

Between :
Bank of Broda, kothapalli
Rep by Branch Manager,
(Previously Vijaya Bank)
... Plaintiff
And
Dasari Sathibabu
S/o.Subbarao, Gokavaram,
E.G.Dist. ...Defendant

NOTICE

The above Suit filed by the plaintiff Bank stands posted to dt.**11-01-2024** for appearance defendant. The above defendant have to appear before the above Court on dt.**11-01-2024 at 10-30 A.M.** and state his objections. Else the matter will be decided in his absence.

Mylavarapu Srimannarayna Murty
Advocate for Plaintiff
Kambalacheruvu,
Rajahmundry. Rajahmundry.
4-01-2024 Cell:9866279439

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No.172/2021

Between:
ఇళ్ళ విజయ కృష్ణంరాజు ...పిటీషనర్
మరియు
ఇళ్ళ సంధ్య, W/o. విజయ కృష్ణంరాజు D/o. పితాని వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.6-58/1, గుబ్బల వారి పాలెం, అనాతవరం గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ ....రెస్పాండెంట్

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ అయిన ఇళ్ళ సంధ్య గార్కి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు ఇళ్ళ సంధ్య గార్కి ఈ పేపర్ నోటీసు ద్వారా వారి హాజరు నిమిత్తం ది.వి. **08-01-2024**న ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియడల పై పిటీషన్‌నందు మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: **08-01-2024**

అమలాపురం **దాకారపు ఎరకయ్య,** అడ్వకేట్
తేది:3-1-2024 అమలాపురం

పుదుచ్చేరి ప్రభుత్వము
జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రాంతీయ విభాగము, యానాం

File No. 05/DIC-Y/Schemes/2023-24/445 **Date: 4 Jan, 2024**

జిల్లా పరిశ్రమ కేంద్రం, యానాం వారు ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ద్వారా నిరుద్యోగులైన యువతీ యువకులకు స్థానికముగా యున్న ప్రభుత్వ కార్యాలయములలో ప్రతి సంవత్సరము శిక్షణ ఇచ్చుచున్నారు. 2023-24 సంవత్సరమునకుగాను ఇన్ ప్లాంట్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ పొందగోరు యువతి యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ కాలము ఒక సంవత్సరము మరియు శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించిన ట్రేడ్స్ వాటికి సంబంధించిన విద్యార్హతలు మరియు జీతముల వివరములు ఈక్రింద పట్టికలో చూపడమైనది.

Sl. No.	Trade	Minimum Qualification	Stipend (Rs. per Month)
1.	Computer Operation & Office Management	3 Years Diploma / Degree / PG with basic Computer knowledge	7500 / 9000
2.	Accounting Assistant (Govt. Dept. / Agencies	3 Years Diploma / Degree / PG in Commerce with basic Computer Knowledge	7500 / 9000
3.	Engineering Assistant (Govt. Dept. / Agencies / DIC / Industries Dept. / Govt. Press / TCP/ PPA/ Electricity Dept./ PWD / Agriculture Workshop / BSNL., ETC.,)	3 years Diploma / Degree / in Engineering	7500 / 9000
4.	Store Assistant (Govt. Dept. / Agencies)	UG/ PG in Arts/ Science / Commerce	7500 / 9000
5.	Chemical / Analytical Lab Analyst (Govt. Dept. / Agencies)	Degree / PG in Science with Chemistry as Subject	7500 / 9000
6.	Clinical Assistant (Govt. Hospitals)	+2 Pass with Science as a subject / SSLC with certificate in Paramedical	4500
7.	Data Entry Assistant (Govt. Dept. / Agencies)	+2 Pass / ITI with Computer Certificate	4500
8.	Front Office Assistant	SSLC / ITI	4500

అర్హత:
1. 25-01-2024 తేది నాటికి 18 సంవత్సరములు పూర్తయి 35 సంవత్సరముల లోపు వయస్సు కలిగి యుండవలెను.
2. కనీసం 3 సంవత్సరముల నుండి యానాం ప్రాంతంలో నివాసి అయి ఉండవలెను.
3. ఇంతకముందు ప్రభుత్వ పథకముల ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు.
4. ఆదాయపు పరిమితి లేదు.

దరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరముల కొరకు 05-01-2024 నుండి ఆఫీసు సమయములలో జిల్లా పరిశ్రమల కేంద్రం, యానాం వారిని సంద్రించి ఉచితంగా పొందవచ్చును. అన్ని వివరములు పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది. 25-01-2024.

సం/- **మునిసామి**
ప్రాంతీయ పరిపాలనాధికారి, యానాం